ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు – 1998 ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవల నియమములు – అర్హులైన ప్రభుత్వ సహాయ కార్యదర్శుల (వ్యక్తిగత కార్యదర్శి వరుస) ప్యానల్, 2018-19 తయారీ - ప్రభుత్వ ఉప కార్యదర్శులు (నాన్ క్యాడర్)(వ్యక్తిగత కార్యదర్శి వరుస)(ఏక విభాగం) పదవుల భర్తీ - 1998 ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవల నియమముల నందలి 6 వ నియమము సడలింపు - ఉత్తర్వులు జారీ.

సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్.) శాఖ

జి.ఒ.ఆర్.టి. సంఖ్య: 1145, తేది. 23-5-2019.

క్రింది వాటిని పరిశీలించండి:

1. జి.ఒ.ఆర్ టి . సంఖ్య.445, సాధారణ పరిపాలన (సేవలు – బి) శాఖ, తేది. 29-10-1998.
2. జి.ఒ.ఎంఎస్. సంఖ్య.175, సాధారణ పరిపాలన (సేవలు – బి) శాఖ, తేది. 27-11-2017.

***

ఉత్తర్వులు:

క్రింది ఇద్దరు ప్రభుత్వ సహాయ కార్యదర్శులు (వ్యక్తిగత కార్యదర్శి వరుస) 2018 -19 ప్యానల్ సంవత్సరం ఆరంభ తేదీ అయిన 01.09.2018 నాటికి ప్రభుత్వ ఉప కార్యదర్శులగ పదోన్నతి కొరకు సహాయ ప్రభుత్వ కార్యదర్శుల ప్యానల్ లో తమ పేర్లు చేర్చుటకు 1998 ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవల నియమముల నందలి 6 వ నియమము నందు నిర్దేశించిన మేరకు రెండు సంవత్సరముల కనీస సేవా కాలము ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవిలో పూర్తి చేయలేదు. కానీ, వారు ఈ ప్యానల్ సంవత్సర కాలములో రెండు సంవత్సరముల సేవా కాలము పూర్తి చేసి యున్నారు. 1998 ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవల నియమముల నందలి 6 వ నియమమును సడలించి ప్రభుత్వ ఉప కార్యదర్శులగ పదోన్నతి కొరకు సహాయ ప్రభుత్వ కార్యదర్శుల ప్యానల్ 2018 -19 సంవత్సరంలో చేర్చవలసినదిగ వారు కోరినారు.

క్రమ సంఖ్య	ప్రభుత్వ సహాయ కార్యదర్శి పేరు (వ్యక్తిగత కార్యదర్శి వరుస)	జనన తేది	ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవిలో చేరిన నియామకపు తేది	రెండు సంవత్సరముల కాలము పూర్తి చేసిన తేది
1	శ్రీ వి. శ్రీనివాస ప్రసాద్, సాదారణ పరిపాలన శాఖ	21-07-1959	03-09-2016 F.N.	02-09-2018 A.N.
2	శ్రీ పి. శారదానంద స్వామి, రెవిన్యూ శాఖ	13-08-1959	10-09-2016 A.N.	10-09-2018 A.N.

2. 1996 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మరియు అధీన సేవల నియమముల నందలి 31 వ నియమము క్రింద ప్రభుత్వము సదరు విషయమును క్షుణ్ణముగా పరిశీలించిన మీదట ప్రభుత్వ సహాయ కార్యదర్శిగ రెండు సంవత్సరముల కనీస సేవా కాలము పూర్తి చేసిన తదుపరి మాత్రమే వారికి వాస్తవ పదోన్నతి ఇచ్చు షరతున, ప్రభుత్వ ఉప కార్యదర్శిగ (నాన్ క్యాడర్) (వ్యక్తిగత కార్యదర్శి వరుస) (ఏక విభాగం) పదోన్నతి కొరకు 2018 -19 సంవత్సరం ప్రభుత్వ సహాయ కార్యదర్శుల (వ్యక్తిగత కార్యదర్శి వరుస) (ఏక విభాగం) ప్యానల్ లో వీరి పేర్లు చేర్చుటకు 1998 ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవల నియమముల నందలి 6 వ నియమమును ఇందుమూలంగ సడలించుచూ ఉతర్వులు జారీ చేయడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్.) శాఖ

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి(అ.గో.)